

# నవభూమి

నిజామాబాద్

అనుబంధం

07 మే,2025 బుధవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# ఇందిరమ్మ ఇళ్లు ఏవీ?



**నిజామాబాద్-నవభూమి:** ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఉమ్మడి జి ల్లాలో లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. సర్కారు చేయూతతో సొంతింటి కల తీరుతుందని ముచ్చటపడ్డారు. కానీ ఇప్పుడు ప్రభు త్వం విధించిన నిబంధనలు చూసి నోరెళ్ల బెడుతున్నారు. ఇంటి నిర్మాణం 600 చదరపు అడుగులకు మించితే బిల్లులు రావని సర్కారు తేల్చి చెబుతుండడంతో ఇంటి నిర్మాణంపై అయోమయంలో పడ్డారు. ఇప్పటికే ఇంటి నిర్మాణ పను లు ప్రారంభించిన వారు బిల్లులు రాక సతమతమవుతున్నారు. వెనుకడుగు..సొంత స్థలం ఉన్న వారు ప్రభుత్వమిచ్చే ఆర్థిక సాయంతోపాటు కొంత అదనంగా ఖర్చు చేసి ఇల్లు కట్టుకోవాలని చాలా మంది భావించారు. లబ్ధిదారుల ఆకాంక్షలకు విరుద్ధంగా కఠిన నిబంధనలు విధించింది. 600 చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఇల్లు కడితే బిల్లులు ఇవ్వబోమని స్పష్టం చేసింది. ఇప్పటికే చాలా మందికి బిల్లులు రాకపోవడంతో మిగిలిన లబ్ధిదారుల్లో భయం పట్టుకుంది. దీంతో ఇల్లు కట్టాలా వద్దా? అన్న సంశయంలో పడిపోయారు.మరోవైపు, గోడలు నిర్మించి కిటికీలు బిగిస్తే రెండో దశ కింద రూ.1.25 లక్షలు మంజూరవుతాయి. జిల్లాలో రెండో దశను 50 మంది లబ్ధిదారులు చేరుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లు మంజూరు ప్రహసనంగా మారిం ది. జీపీ కార్యదర్శి ఫీల్డ్ విజిట్ చేసి ఫొటో వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. గృహ నిర్మాణ శాఖ ఏఈ క్షేత్ర స్థాయిలో మరోసారి పరిశీలించి ఆమోదిస్తాడు. కలెక్టర్ లాగిన్ అయ్యాక గృహ నిర్మాణ శాఖకు పంపడంతో బిల్లులు మంజూరు అవుతాయి.నిరుపేదలతో చెడుగుడు..నిరుపేదలతో చెడుగుడు ఆడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. పేదలకు గూడు కల్పించే పథకంలో కొర్రీలు పెట్టి లబ్ధిదారులను బెంబేలెత్తిస్తున్నాయి. కేంద్ర నిధులపై ఆధారపడిన రాష్ట్రం సైతం వెనుకాముందు ఆలోచించకుండానే ఇండ్ల నిర్మాణాల పేరిట ప్రజలను ప్రోత్సహించింది. పాత ఇండ్లను కూల్చి వేసి మరీ కట్టుకోవాలంటూ వెంటపడింది. తీరా ఇప్పుడు నిర్దిష్ట ప్రమా ణాల్లో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోలేదని నిజామాబాద్ జిల్లాలో 80 మందికి బిల్లులు ఆగిపోవడం చర్చనీయాంశమైంది.నిలిచిన బిల్లులు..అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ హామీ ఇచ్చింది. సొంత జాగాలో ఇళు కట్టుకున్నప్పటికీ సాయం చేస్తామంటూ గొప్పలు చెప్పింది. ఇది నమ్మిన ప్రజలు కాంగ్రెస్‌ను గద్దెనెక్కించారు. అధికారంలోకి వచ్చాక హామీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇందిరమ్మ ఇండ్ల విషయంలోనూ అలాగే వ్యవహరిస్తున్నది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 50 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నారు. మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి లబ్ధిదారులను గుర్తించారు. ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం వస్తుందనుకుని ఆశ పడిన లబ్ధిదారులకు నిరాశే మిగిలింది. పూటకోమారు గృహ నిర్మాణ శాఖ అధికారులు వచ్చి నిబంధనల మేరకే ఇళ్లు కట్టాలంటూ చెబుతుండడంతో లబ్ధిదారులు బెంబేలెత్తుతున్నారు. నిబంధనల మేరకు కాకుండా ఏ కాస్త అటుఇటు కట్టినా బిల్లులు రావని చెబుతుండడంతో భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో నిబంధనల ఉల్లంఘన పేరుతో 80 మందికి పైగా బిల్లులు నిలిచి పోయాయి. నిజామాబాద్ జిల్లాలో 2,807 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా, ఇందులో సగం కూడా ముగ్గు పోయలేదు. 950 మంది వరకు మాత్రమే పనులు ప్రారంభించగా, ఇందులో 200 నిర్మాణాలు పునాది దశకు చేరాయి. 150 మంది వివరాలను ఇందిరమ్మ యాప్‌లో నమోదు చేయగా, 130 మందికి రూ.లక్ష చొప్పున మొదటి విడుత డబ్బులు వచ్చాయి. మిగిలిన వారికి టెక్నికల్ కారణాలు చూపి బిల్లులు ఆపేశారు.కాంగ్రెస్ చేసిన పొరపాటు..నిరుపేదలకు మాత్రమే ఇల్లు కట్టించేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన నిబంధనలను ప్రభుత్వం కఠినంగా రూపొందించింది. గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2.50 లక్ష వరకు ఆర్థిక సాయం అందిస్తున్నది. 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు మాత్రమే ఇండ్లు నిర్మించుకోవాలి. రాష్ట్ర ప్రభు త్వం ఈ నిబంధనను పట్టించుకోకుండా ఎంత వైశాల్యంలోనైనా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవచ్చని తొలుత చెప్పింది.అయితే, పనులు మొదలయ్యాక కేంద్ర సాయం కోసం అర్రులు చాచడంతో అసలు విషయం తెలిసింది. ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగుల కన్నా అధికంగా ఉండటంతో వాటికి కేంద్రం నుంచి నిధులు విడుదలయ్యే అవకాశం లేకుండా పోయింది. దీంతో ఏమి చేయాలో అర్థం కాక రాష్ట్ర ప్రభుత్వం తలలు పట్టుకుంటున్నది. అదనపు వైశాల్యంలో నిర్మించుకున్న ఇండ్లను రద్దు చేయాలా? లేక కేంద్రంతో సంబంధం లేకుండా రూ.5 లక్షలు తమ ఖజానా నుంచే ఇవ్వాలా? అని తేల్చుకోలేని కాంగ్రెస్ సర్కారు.. లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నది.



# పాలనలో రేవంత్ సర్కార్ విఫలం

## హామీలు అమలుచేయాలని

# ఆందోళన




**మోర్తాడ్, -నవభూమి:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలుచేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు కమ్మర్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఐక్యరైతుసంఘం జిల్లా అధ్యక్షుడు సారాసురేశ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం.. గిరిజనులు, రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలని, గిరిజనేతరులు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు, రైతుభరోసా, వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడిగితే, గత ప్రభుత్వం చేసిన అప్పుల ఊబిలో కూరుకుపోయామని సొల్లు కబుర్లు చెబుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్ఐ శరత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బాలయ్య, అశోక్, శ్రీనివాస్, ముత్తెన్న, గోవింద్, శంకర్, నర్సయ్య, ముత్తెన్న, బడెసాబ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లు రద్దు చేయాలి



## బదిలీపై వెళుతున్న బ్యాంక్ అధికారికి సన్మానం



**పోతంగల్ -నవభూమి:** బదిలీపై వెళుతున్న బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ కు ఖాతాదారులు సన్మానించారు. నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం కల్లూర్ గ్రామంలోని కెనరా బ్యాంకులో అసిస్టెంట్ మేనేర్గా విధులు నిర్వహిస్తున్న ఉమేష్ ఎడపల్లికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా అయనకు మంగళవారం ఖాతాదారులు ఘనంగా సన్మానించారు. మూడు సంవత్సరాలుగా బ్యాంకులో అందరితో మమేకమై విశేష సేవలందించారని కొనియాడారు.ఆయన విధి నిర్వహణలో సమర్థంగా పనిచేసి ఖాతాదారుల మన్ననలు పొందారని, ఆయన భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్, క్యాషియర్ నరేష్, స్థానికుల లింగప్ప, రామ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సొందే లింగప్ప, శ్రీనివాస్ రెడ్డి, బస్వంత్ పటేల్, మక్కయ్య, ఈశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నాగయ్య, శ్రావణ్, కిరణ్, హన్మండ్లు తదితరులున్నారు.

## మాందాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**బీబీపేట్ -నవభూమి:** గ్రామాల అభివృద్ధిదే షబ్బీర్ అలీ లక్ష్యం అన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుతారి రమేష్ అన్నారు. మంగళవారం బీబీపేట్ మండలం మాందాపూర్ గ్రామంలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ కృషితో గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి ఎన్ఆర్జీఈఎస్ నిధులు 15 లక్షలు రూపాయలు మంజూరు చేసినందుకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ..మండల కేంద్రతో పాటు మందాపూర్, జనగామ, యదారంచ, తుజాల్ పూర్ తదితర గ్రామాల్లో సీసీ రోడ్డు పనులు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, జిల్లా నాయకులు భూమా గౌడ్, మండల యువజన అధ్యక్షులు మహేష్ కుమార్, మాదాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతకుంట రాకేష్ రెడ్డి, రొడ్డ రాజు, శ్రీనివాస్ గౌడ్, నరసింహులు, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నరేందర్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రవాణా ఆపాలి..

**బోధన్ -నవభూమి:** ఇసుక రవాణాను ఆపాలని డిమాండ్ చేస్తూ బోధన్ మండలంలోని సిద్ధాపూర్ -ఖండ్గామ్ గ్రామాల రోడ్డుపై కల్దుర్కి గ్రామ రైతులు సోమవారం ఇసుక టిప్పర్లను అడ్డుకొని నిరసన తెలిపారు.కొన్ని నెలల నుంచి మంజీరా నది నుంచి ఇసుక టిప్పర్లు అధికలోడ్తో వెళ న్నాయని, దీంతో రోడ్లు ధ్వంసమై పంట పొలాలకు వెళ్లాలంటే దారి లేకుండా పోయిందని వాపోయారు. వెంటనే ఇసుక రవాణాను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.



# పాలనలో రేవంత్ సర్కార్ విఫలం

**మోర్తాడ్, -నవభూమి:** ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని పెద్దపెద్ద మాటలు చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి.. వారిని నమ్మించి గొంతుకోశాడని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. నాడు ఓట్ల కోసం ఉద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత ఇప్పుడు వారిని అవమానించేలా మాట్లాడడం విడ్డూరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహారం ఓడ ఎక్కేదాక ఓడ మల్లన్న, ఓడ ఎక్కినాక బోడి మల్లన్న అనే మాదిరిగా ఉన్నదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మైస్థైర్యం దెబ్బతినే విధంగా బెదిరింపు ధోరణితో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన తీరును వేముల తప్పుబట్టారు.ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. అధికారంలోకి రాగానే మంచి పీఆర్సీ, పెండింగ్‌లో ఉన్న డీఏలు, 317 జీవో బాధితులకు 48గంటల్లో న్యాయం చేస్తామని, పెన్షనర్ల బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. పెన్షనర్లకు రావాల్సిన డబ్బులు రాక విగతజీవులుగా మారుతున్నా..ప్రభుత్వంలో చలనం లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఫోర్త్‌సిటీ, మూసీ ప్రాజెక్ట్, స్కిల్ యూనివర్సిటీ, అందాల పోటీలకు డబ్బులు ఉంటాయని, కానీ ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు చెల్లించేందుకు డబ్బులు ఉండవా అని ప్రశ్నించారు. డబ్బుల్లేవంటూ రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందంటూ తక్కువ చేసి మాట్లాడితే పెట్టుబడులు ఎక్కడి నుంచి వస్తాయని నిలదీశారు. వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే..ఒకప్పుడు తెలంగాణ ఆర్థికంగా బలంగా ఉన్నదని మాట్లాడి, ఇప్పుడేమో దివాళా తీసిందంటూ పూటకో మాటమాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఏడాదిన్నరలోనే రాష్ట్రాన్ని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికార యావకోసం హామీలు ఇచ్చేటప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలియదా అని ప్రశ్నించారు. పాలనలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఉద్యోగులను అవమానపరిచేలా, బెదిరించేలా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మాటలను పూర్తిగా ఖండిస్తున్నట్లు తెలిపారు.



# లేబర్ కోడ్లు రద్దు చేయాలి

**కంఠేశ్వర్-నవభూమి:** కార్మికుల మెడకు ఉరితాడు లాంటి నాలుగో లేబర్ కోడ్లను రద్దు చేయాలని, మోటార్ వాహన చట్టం 2019ని సవరించాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్టి డబ్ల్యూ ఎఫ్-సిఐటియు)జిల్లా అధ్యక్షులు కటారి రాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నిజామాబాద్ జిల్లాలో ఆర్టీవో కార్యాలయంలో ఇన్చార్జి డిటిఓ రాహుల్ కుమార్ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కటారి రాములు మాట్లాడుతూ..కేంద్రలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ, మొత్తం రవాణా రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసేందుకు పూనుకుంటున్నది. కార్మికవర్గం రక్తం చిందించి 100 సంవత్సరాల క్రితం నుండి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసే, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ను తీసుకొచ్చింది. ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మికుల హక్కులను హరించి, కార్మికుల్ని బానిసలుగా చేసేందుకు బిజెపి ప్రభుత్వం పూనుకుంటున్నది. అందుకే కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు వెనక్కి కొట్టి, మన సమస్యల పరిష్కారానికై, రవాణా రంగాన్ని రక్షించడానికి, ప్రమాదకరమైన 4 లేబర్ కోడ్ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 మే 20న దేశవ్యాప్త సమ్మెకు కేంద్ర, రాష్ట్ర



కార్మిక సంఘాలు మరియు రోడ్డు రవాణా కార్మిక సంఘాల అఖిల భారత సమన్వయ కమిటీ పిలుపునిచ్చాయి.తెలంగాణ రాష్ట్రంలోని రోడ్డు రవాణా రంగంలో పనిచేసే ఆటో, క్యాబ్, డిసిఎం, లారీ, ట్రాలీ, మినీ డిసీఎం, టాటా ఎసి, ట్రాక్టర్, అంబులెన్స్, స్కూల్ బస్సు, ట్రక్కు, ప్రొక్లైనర్, వరికోత మిషన్, జెసిబి, బోర్ బండి, టూరిస్ట్ బస్సు, ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు, క్లీనర్స్, మెకానిక్స్, ఆపరేటర్లందరూ పెద్దఎత్తున మే 20న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ పబ్లిక్ %ండ% ప్రయివేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేస్తోంది. ఈ సమ్మె ఎందుకు..? కార్మికులకు కొద్దిపాటి ఉపశమనాన్ని, భద్రతను కల్పించే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ తెచ్చింది. వాటి అమలు కోసం ప్రభుత్వం తీవ్రమైన ప్రయత్నాలు చేస్తోంది. అవి అమలులోకి వస్తే యూనియన్ ఏర్పాటు చేసే హక్కు సమిష్టి బేరసారాల హక్కు, సమ్మె చేసే హక్కు లాంటివన్నీ రద్దవుతాయి. కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాల కారణంగా ప్రజా రవాణా, సరుకు రవాణా రంగాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయి. అయినప్పటికీ, మనకు కార్మిక చట్టాలు, కనీస వేతనాలు, సామాజిక భద్రత, ఈఎస్ఐ, పిఎఫ్, నిర్దిష్ట పని గంటలు లేవు. పైగా పోలీసు అధికారుల వేధింపులు, ట్యాక్సు, జరిమానాలు అనేక రెట్లు పెరిగాయి. అన్ని నిత్యావసర వస్తువులు, విద్య, ఆరోగ్యంపై ఖర్చులు చాలా పెరిగాయి. కావున మే 20 న జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# గ్రామాల అభివృద్దే షబ్బీర్ అలీ లక్ష్యం

**కామారెడ్డి-నవభూమి:** బిబిపేట్ మండలం మాందాపూర్ గ్రామంలో మాజీ మంత్రి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కృషితో గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి ఎన్.ఆర్. ఈ.జీ.ఎస్ నిధులతో రూ.15 లక్షలతో నిధులు మంజూరు చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు సుతరి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, జిల్లా నాయకులు భూమా గౌడ్, మండల యువజన అధ్యక్షులు మహేష్ కుమార్, మాదాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతకుంట రాకేష్ రెడ్డి, రోడ్డరాజు, శ్రీనివాస్ గౌడ్, నరసింహులు, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,



ప్రభాకర్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి బాబు పాల్గొన్నారు.


## అపరిశుభ్రంగా మురుగు కాలువలు.. ఇబ్బంది పడుతున్న జనం



**పోతంగల్ –నవభూమి:** మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ వద్ద రోడ్డు ప్రక్కన గల మురుగు కాల్వలు బురదతో పేరుకుపోయి గడ్డి, పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా తయారయ్యాయి. మురుగు నీరు పారడం లేదు. నెలలు గడుస్తున్నా పంచాయతీ అధికారులు మురుగు కాలువలు శుభ్రం చేయించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇండ్లలోకి దుర్వాసన వెదజల్లుతోందని, కాలువలు శుభ్రం చేయకపోవడంతో రాత్రిపూట దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.

## గాలివాన బీభత్సం

**బోధన్, –నవభూమి:** ఉమ్మడి జిల్లాలో గాలివాన బీభత్సం సృష్టించింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంతోపాటు డిచ్‌పల్లి, భీమ్‌గల్, కోటగిరి, బోధన్, సాలూర, ఎడపల్లి తదితర మండలాల్లో సోమవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతోపాటు ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. సుమారు గంటన్నరపాటు కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ధాన్యం.. వర్షార్పణం జిల్లాకేంద్రంలోని మార్కెట్‌యార్డుతోపాటు డిచ్‌పల్లి మండలంలోని డిచ్‌పల్లి, నడ్పల్లి, ధర్మారం, బర్ధిపూర్, రాంపూర్, సుద్దులం, యానంపల్లి, మిట్టాపల్లి, మెంట్రాజ్‌పల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న వరి ధాన్యం తడిసి ముద్దయ్యింది.ఒకసారిగా వర్షం కురవడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కాపాడుకోవడానికి వారు నానా పాట్లు పడ్డారు. కొద్దిరోజులుగా కొనుగోలు కేంద్రాలకు లారీలు సక్రమంగా రాకపోవడంతో తూకం వేసిన బస్తాలు ఎక్కడికక్కడే కొనుగోలు కేంద్రాల్లో ఉండిపోయాయి.దీనికి తోడు ఈదురుగాలులతో మామిడికాయలు సైతం రాలిపోయాయి. రెండు గంటల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. భీమ్‌గల్ పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లు నేలకూలాయి. దీంతో భీమ్‌గల్ నుంచి ఆర్మూర్ వరకు వయా వేల్పూర్ మీదుగా వెళ్లే ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. ప్రయాణికులే దిగి వాహనాలను పక్కన నిలిపి స్వయంగా రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను పక్కకు తొలగించారు.





## పెన్షన్ చెల్లించేందుకు చర్యలు చేపట్టాలి..



**కంఠేశ్వర్ –నవభూమి:** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికేట్ ను మీసేవ ద్వారా, టీ యాప్ ద్వారా సమర్పించిన కూడా నిజామాబాద్ జిల్లాలో దాదాపు 753 మందికి ఏప్రిల్ నెల పెన్షన్ ను చెల్లించబడలేదని, తక్షణమే వారికి పెన్షన్ చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతూ మంగళవారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజాంబాద్ జిల్లా కమిటీ డి. టి. ఓ./ట్రెజరరీడిప్యూటీ డైరెక్టర్ దశరత్ కి మెమోరాండం సమర్పించినట్లు జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు, డివిజన్ అధ్యక్షులు శిర్ప హనుమాన్లు, జిల్లా కోశాధికారి ఈ.వి.యల్. నారాయణ తెలిపారు. పెన్షన్ రానటువంటివారు తక్షణమే సంబంధిత ఎస్.టి. ఓ. కార్యాలయాలకు 7799934018,లేదా 9912994202 నంబర్లకు వీడియోకాల్ చేసి పి.పి.ఓ.ఐ.డిని తెలిపి లైవ్ సర్టిఫికెట్ ను అప్డేట్ చేసుకోవాలని, లేదా సంబంధిత ఎస్ టి ఓ కార్యాలయాలకు ప్రత్యక్షంగా వెళ్లి అప్డేట్ చేసుకోవాలని సంఘ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి ఈ వి ఎల్ మాట్లాడుతూ.. ఈనెల 15వ తేదీ లోపుగా పెన్షన్ రానటువంటి వారికి పెన్షన్ చెల్లించేందుకు చర్యలు చేపడతానని సంఘ ప్రతినిధులకు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. జిల్లా ట్రెజరరీ అధికారిని కలిసిన వారిలో జిల్లా నాయకులు లావు వీరయ్య, హమీరుద్దీన్, లక్ష్మీనారాయణ, మాణిక్యం, యగ్నేష్ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి వ్యాఖ్యలు విచారకరం



**కంఠేశ్వర్ –నవభూమి:** ఉద్యోగులు బోనసులడగట్లేదు, సంక్షేమ పథకాలు ఆపి జీతాలు పెంచమనట్లేదు, మాకు రావాల్సిన డిఎలు ప్రకటించాలని, మేము దాచుకున్న జిపిఎఫ్ సొమ్ములే అవసరానికి మాకు ఇవ్వమని అడుగుతున్నారు. రిటైరైన ఉద్యోగులు వారికి రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం 14 నెలలుగా ఎదురుచూస్తున్నారు. అవి ఈ ఆర్థిక సంవత్సరంలో క్లియర్ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రిగారు ఇప్పుడు మాట మార్చడం విచారకరం అని స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ధర్మేందర్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ఒక ప్రకటనలో అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి చర్చలు సంప్రదింపుల ద్వారా సమస్యలు పరిష్కరించాలి కానీ ఇలా మాట్లాడటం శోచనీయం. డి ఎ లు, పిఆర్సి లు అనేవి ఉద్యోగుల హక్కులు వాటిని సకాలంలో అందించవలసిన బాధ్యత ప్రభుత్వాలది ఇప్పటికైన ముఖ్యమంత్రి గారు జెఎసి ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరించి అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రభుత్వం పట్ల ఉద్యోగుల్లో విశ్వాసం నిలుపుకోవాలని కోరుతున్నాం.

## ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**భీంగల్ –నవభూమి:** భీంగల్ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నటువంటి ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ శిబిరాల సమ్మర్ క్యాంప్, జిల్లా పరిషత్ హైస్కూల్ భీంగల్ నందు నిర్వహించబడుతుందని భీంగల్ మండల విద్యాశాఖ అధికారి డి. స్వామి మంగళవారం రోజు పత్రిక సమావేశంలో తెలియజేశారు. ఇందులో మ్యూజిక్ డ్యాన్స్, డ్రాయింగ్ యోగా, కరాటే నేర్పించడం జరుగుతుందని అలాగే ప్రతి ఈవెంట్ ఒక గంట సేపు ఉంటుందని,ఈ క్యాంప్ ఈనెల 10వ తారీకు నుండి 24 తారీకు వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని తెలియజేశారు. అలాగే విద్యార్థులకు స్నాక్స్ అందజేస్తారని తెలియజేశారు. ఇట్టి అవకాశాన్ని మండలంలోని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఇట్టి సమ్మర్ క్యాంప్ లో పాల్గొనే విద్యార్థులు రేపటినుండి భీంగల్ హై స్కూల్ లో తమ వివరాలను ఉదయం 8 గంటల నుండి నమోదు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు.

## అండర్ సెక్షన్ 163 బి.ఎన్.ఎస్ అమలు



**కంఠేశ్వర్ –నవభూమి:** తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల సిఈటి %–% 2025 లోని జిల్లా లోని అన్ని పరీక్ష కేంద్రాలలో 2025–26 సంవత్సరానికి 1 సంవత్సరం ఇంటర్మీడియట్‌లో ప్రవేశం కోసం మే 10 న ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ముందస్తుగా నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, నిషేధిత ఆదేశాలు మంగళవారం జారీ చేశారు. కావున నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎక్కడ ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ముందస్తు గా నిరోధించాలనే ఉద్దేశ్యంతో అండర్ సెక్షన్ 163 బి.ఎన్.ఎస్ అమలులో ఉంటుంది అని తెలియజేశారు. అండర్ సెక్షన్ 163 బి.ఎన్.ఎస్ ప్రకారం..ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్ష కేంద్రాల వద్ద గుమి కూడరాదు. నిషేదిత వస్తువులతో పరీక్ష కేంద్రాల వద్ద తిరుగవద్దు. అన్ని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలోని అన్ని జిరాక్స్ సెంటర్‌లను 10–05–2025 (ఉదయం 07.00 నుండి సాయంత్రం 2:00 గంటల వరకు) మూసివేయాలి అని, నిషేధిత ఉత్తర్వులు 10–05–2025 (ఉదయం 07:00 నుండి సాయంత్రం 2:00 వరకు) అమలులో ఉంటాయి అని తెలియజేశారు.

## ఎమ్మెల్యేకు పార్ట్ టైం అధ్యాపకుల వినతి



**కామారెడ్డి–నవభూమి:** తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ విశ్వవిద్యాలయం పార్ట్ టైమ్ అధ్యాపకులు బుధవారం ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాలలో తాము గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తూ నయా బానిసత్వానికి గురవుతున్నామని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం జీ.వో 21 తీసుకువచ్చి కనీసం తమ సర్వీసులను పరిగణలోకి తీసుకోకుండా రెగ్యులర్ నోటిఫికేషన్ ఇవ్వడం సరికాదని తెలిపారు. తమకు మినిమం టైం స్కేల్ అమలు చేసి రెగ్యులర్ రిక్రూట్మెంట్‌లో మొదటి ప్రాధాన్యత కల్పించాలని వారు కోరారు. అనంతరం వారి సమస్యల పట్ల ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ.. పార్ట్ టైమ్ అధ్యాపకుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ ప్రెసిడెంట్ డా. ప్రసన్న, డా. ఇంద్రకరణ్ రెడ్డి. డా. గంగాధర్. డా.రఘువీర్. డా.అలోక్, డా.పోతన్న, శ్రీకాంత్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన ధర్మ సమాజ పార్టీ సభ్యులు

**జక్రాన్‌పల్లి –నవభూమి:** జక్రాన్ పల్లి మండల్ ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా జక్రంపల్లి మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎండి మాలిక్ కలిసి సన్మానించారు .ఈ కార్యక్రమంలో జక్రాన్ పల్లి మండల ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు మహేష్,రవి,దిలీప్,రాజు,నవీన్, అజిత్, తదితరులు పాల్గొన్నారు



## సంతలో సరుకులా.. బాలుడి విక్రయం!

**లింగంపేట-నవభూమి:** సంతలో సరుకులా ఓ బాలుడిని విక్రయించిన ఘటనలో తల్లి సహా ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాఘవేంద్ర సోమవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకా రం.. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన బూస లావణ్యకు ఐదేండ్ల క్రితం నర్సింహులుతో వివాహం కాగా ఒక బాబు, పాప జన్మించారు. కొంతకాలం క్రితం నర్సింహులు మృతి చెందగా లావణ్య ఓ వస్త్రదుకాణంలో పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నది. ఈ క్రమంలో ఆమెకు పర్మళ్ల గ్రామానికి చెందిన కూలిపని చేసుకుంటున్న చాకలి సాయిలుతో పరిచయం ఏర్పడింది. భార్య గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోవడతో సాయిలు ఒంటరిగా ఉంటున్నాడు. దీంతో సాయిలు బూస లావణ్య సహజీవనం చేస్తున్నారు. మనం ఆటో నడపుకుంటూ జీవిద్దామని, ఆటో కొనుగోలు కోసం బాలుడిని విక్రయిద్దామని లావణ్యను ఒప్పించాడు. లావణ్య తన వద్ద కూతురు ఉంచుకొని, కుమారుడు నిఖిల్(5)ను పర్మళ్ల గ్రామానికి చెందిన నసీమాకు రూ.50వేలకు విక్రయించారు. సదరు బాలుడిని నసీమా.. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రాజిపేటలో ఉన్న సోదరి షాహిదాకు రూ.50 వేలకు విక్రయించింది. షాహిదా సైతం ఆ బాలుడిని కుంచాల శేఖర్‌కు లక్ష రూపాయలకు విక్రయించింది. సాయిలు మొదటి భార్య తిరిగి ఇంటికి రావడంతో లావణ్యను బయటికి పంపించివేశాడు. బాలుడిని విక్రయించిన విషయం చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు తెలియడంతో వారు పోలీసులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. బాలుడిని స్వాధీనం చేసుకుని బాలల సంరక్షణ కేంద్రానికి తరలించినట్లు చెప్పారు. బాలుడి తల్లి బూస లావణ్య, చాకలి సాయిలు, నసీమా, షాహీదా, కుంచాల శేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## నస్రుల్లాబాద్‌లో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



**బీర్కూర్,-నవభూమి:** బీర్కూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం వేసవి శిక్షణ శిబిరాన్ని ఇన్‌ఛార్జి ఎంఈఓ వెంకన్న ప్రారంభించారు. ఈ శిబిరంలో అథ్లెటిక్స్, వాలీబాల్, చెస్, డిస్క్ తో తదితర క్రీడా పోటీల తో పాటు కంప్యూటర్ పరిజ్ఞానంపై శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ శిబిరం 15 రోజులపాటు కొనసాగుతుందని ఉదయం ఏడు గంటల నుంచి 9 గంటల వరకు శిక్షణ తరగతులు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. కావున విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీ ప్రసాద్, మాజీ ఎంపీపీ రఘు, మేకల విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం త్వరగా తరలించాలి..

**రామారెడ్డి -నవభూమి::** అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని త్వరగా తూకం వేసి తరలించాలని మంగళవారం జిల్లా సహకార అధికారి పి రామ్మోహన్ సూచించారు. మండలంలోని రామారెడ్డి, పోసానిపేట్, ఉప్పల్ వాయి వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కళ్ళల్లో ధాన్యాన్ని తాడపకుండా టార్పలిన్ కవర్లతో భద్రపరచాలని, ఎండిన వడ్లను వెంటనే తూకం వేయాలని, ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ట్యాబ్ లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు సదాశివారెడ్డి, మానిటరింగ్ అధికారి సాయిలు, కడెం బైరయ్య, సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## వేసవి శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన ఎంఈఓ



**కామారెడ్డి, -నవభూమి:** బీబీపేట మండల కేంద్రంలోని తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం ను మండల విద్యాధికారి శ్రీ రామిని అశోక్ మంగళవారం ఉదయం 9 గంటలకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..వేసవి శిక్షణ శిబిరంలో ఇండోర్ గేమ్స్, చెస్, క్యారమ్స్, చిత్రలేఖనం, కంప్యూటర్స్ లో పెయింట్ నేర్పించడం జరుగుతుందన్నారు. 15 రోజులపాటు ఉదయం 8 నుంచి 11:00 వరకు ఈ శిబిరాన్ని నిర్వహిస్తారనీ ప్రభుత్వ పాఠశాలలో చదివే 6 నుంచి 9 తరగతి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూల రవీంద్రారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అరుంధతి, కుమారి సంధ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గా వినోద్



**జక్రాన్‌పల్లి-నవభూమి:** : కాంగ్రెస్ పార్టీ నిజాంబాద్ రూరల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా వినోద్ కు నియామక పత్రాన్ని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అందజేశారు. డిచ్పల్లి మండలం ధర్మారం గ్రామంలో బృందావన్ గార్డెన్ లో రూరల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో భాగంగా నిజాంబాద్ రూరల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్గా సోప్పరీ వినోద్ ముదిరాజ్, ధర్పల్లి మండలానికి చెందిన అనిల్ ను కన్వీనర్ గా నియమించినందుకు నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ.. మా మీద నమ్మకం ఉంచి ఇంత మంచి అవకాశం ఇచ్చినందుకు మేము దానిని సక్రమంగా వినియోగిస్తామని హామీ ఇస్తున్నామన్నారు. ఈ ఎంపికకు సహకరించిన జిల్లా యువజన నాయకులకు కృతజ్ఞతలు అని అన్నారు. కార్యక్రమంలో ఉమ్మాజీ నరేష్ కి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగా రెడ్డి కి, ఐ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ మునిపల్లీ పెద్ద సాయి రెడ్డి, మాజీ సర్పంచ్ లు చిన్న సాయి రెడ్డి, కాటిపల్లి నర్సారెడ్డి, సొసైటీ చైర్మన్ అర్గుల్ ఆర్మూరు గంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చిన్నారెడ్డి , కార్యక్రమంలో నాట్ట తిరుపతి, పవన్ కళ్యాణ్, వినోద్, శీను, రమణ, సాయి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఐదుగురికి జైలుశిక్ష ..

**కంఠేశ్వర్-నవభూమి:** : మద్యం సేవించి వాహనాలు నడిపిన ఐదుగురికి జైలు శిక్షపడింది. 21 మందికి జరిమానా విధించామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. కమీషనర్ ఆదేశాల మేరకు నిజామాబాద్ అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాదారులు మద్యం త్రాగి వాహనాలు నడుపడం వలన 25 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టునిర్వహించామన్నారు. ఈనెల 6న పోలీస్ స్టేషన్ల వారిగా పట్టుబడిన వారికి అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం వారిని మంగళవారం జిల్లా మార్నింగ్ కోర్టులో హాజరు పరిచారు. విచారించిన స్పెషల్ జుడిషియల్ 2వ క్లాస్ మెజిస్ట్రేటు ఐదుగురికి జైలు శిక్ష విధించాలని తెలిపారు. కావున ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని పోలీసులు సూచించారు. వాహనదారులు పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

## కార్మికులపై పనిభారం తగ్గించాలి..



**కంఠేశ్వర్ -నవభూమి:** కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, టీజీ యూఈ ఈ యు సిఐటియు రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సింగిరేడ్డి చంద్రరేడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియి నిజాంబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ ఈ ని ని కలిసి ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. విద్యుత్ సంస్థలో పనిచెస్తూనా కార్మికుల సమస్యలపై నిజాంబాద్ సర్కిల్ ఎస్ ఈ ని కలిసి విద్యుత్ సంస్థలో పనిచేసినటువంటి కార్మికులపై పనిభారం తగ్గించాలని తెలిపారు. సబ్ స్టేషన్ లో ఖాళీగా ఉన్న ఆపరేటర్ పోస్టులు భర్తీ చేయాలని అన్నారు. కార్మికులు లేక ఒకొ సబ్ స్టేషన్ లో ఇద్దరు డ్యూటీ చేసే పరిస్థితి ఉందని, ఇంకొకరిని డ్యూటీకి అడ్జస్ట్ చేయాలని సూచించారు. ప్రతి సబ్ స్టేషన్ లో ముగ్గురు డ్యూటీ చేసే విధంగా తాత్కాలికంగానైనా.. ఇతర ఉద్యోగులతోనైనా పని చేయించాలని కోరారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన పేయిడ్ హాలిడేసు కూడా అధికారులు ఇవ్వడం లేదని, వాటిని వెంటనే పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియి నిజాంబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ ఈ ని ని కలిసి చర్చించడం జరిగిందని అన్నారు. వారు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కారం చేస్తారని హామీ ఇచ్చినట్లు తెలిపారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్.నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, ప్రభాకర్, మురళి, థామస్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈసాయి పేటలో ఉచిత పశు వైద్య శిబిరం..



**కామారెడ్డి--నవభూమి:** కామారెడ్డి మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పాల్వంచ మండలంలోని ఈసాయి పేట్ గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ పశు వైద్య శిబిరంలో పశు సంవర్ధక శాఖ వైద్యులు గ్రామంలోని పశువులకు ఉచితంగా గాలికుంటూ టీకా, గర్భకోశ వ్యాధి శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో (32) పశువులకు గర్భకోశా వ్యాది చికిత్సలు, (18) పశువులకు చుడి పరీక్షలు, (15) దూడలకు నట్టల మందులు వేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సుదర్శన్ రావు, భూపతి, భూమయ్య, రాజలింగం, జ్యోతి రెడ్డి, ఏఎంసీ కార్యదర్శి ధర్సింగ్ , రమేష్, వైద్యులు డాక్టర్ రవికిరణ్, డాక్టర్ అనిల్ రెడ్డి, డాక్టర్ మౌనిక, డాక్టర్ హేమశ్రీ, పశు వైద్య సిబ్బంది, ఎల్ ఎస్ ఏ మాహేష్, ఓఎస్ రిజ్వాన్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సోమార్పేటలో ఉచిత వైద్య శిబిరం..

**కామారెడ్డి--నవభూమి:** మాచారెడ్డి మండలంలోని సోమార్పేట గ్రామంలో హైదరాబాద్ మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ డాక్టర్ల బృందం సోమార్పేట గ్రామంలోని ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రజలకు వివిధ పరీక్షలను ఉచితంగా నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవసిలాల్ నాయక్, ఏఎంసి డైరెక్టర్ మనావత్ గణేష్ నాయక్, మాజీ సర్పంచ్ మహమ్మద్ రంజాన్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ ఏసీపీ నారాయణ బదిలీ ..





**కంఠేశ్వర్ -నవభూమి:** నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ బదిలీ అయ్యారు. డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా నిజామాబాద్ ట్రాఫిక్ విభాగం నూతన ఏసీపీగా సీటీసీలో ఉన్న మస్తాన్ అలీకి లుక్ ఆఫ్ బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. ఏసీపీ నారాయణ బదిలీ అంశం నిజామాబాద్ కమిషనరేట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆయనపై పలు అవినీతి ఆరోపణలున్నాయి. దీంతో పాటు ట్రాఫిక్ విభాగంలో పనిచేసే ఓ మహిళా కానిస్టేబుల్ సైతం ఏసీపీ తీరుపై ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. విచారణ జరిపిన అధికారులు నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. దీంతో ఏసీపీ నారాయణను డీజీపీ కార్యాలయనికి అటాచ్ చేశారు.

# అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి సన్మానం



**రామారెడ్డి-నవభూమి:** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 596 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన నిమ్మ అంచితను మంగళవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి పలువురితో కలిసి కామారెడ్డిలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాసస్థాయిలో మొదటి స్థానంలో నిలిచినందుకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మంచి చదువులు చదివి, ఉన్నత స్థానంలో స్థిరపడాలని, తల్లిదండ్రులకు, గురువులకు, పుట్టిన గడ్డకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గీ రెడ్డి మహేందర్ రెడ్డి, నరాల శ్రీనివాస్ రెడ్డి, రగోతం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధురాలు మృతి ..



**కామారెడ్డి -నవభూమి:** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన శతాధిక వృద్ధురాలైన పుల్లూరి బాలవ్వ ఈ నెల 5న మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన సమాచారం ప్రకారం.. ఆమె మృతి చెందే వరకు ఆమె పనులు ఆమెనే చేసుకునేదని, ఏ పనికైనా ఇతరులపై ఆధారపడకుండా చురుకుగా ఉండేదని అన్నారు. ఆమెకు కొద్దిపాటి జ్వరం వచ్చి ఈనెల 4న మృతి చెందడం జరిగిందన్నారు. శతాధిక వృద్ధురాలు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# కోరట్ పల్లి గ్రామ అభివృద్ధికి కృషిచేస్తా: ఎమ్మెల్యే



**డిచ్ పల్లి--నవభూమి:** మండలంలోని కోరట్ పల్లి గ్రామ అభివృద్ధి కి నీదులను కేటాయించి అబివృద్ధి చేస్తానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ జాహుర్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి అద్వర్యంలో విడిసి సభ్యులు ఎమ్మెల్యే ను కలిసి శాలువాతో సత్కరించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో నేలకోని ఉన్న సమస్యలను వివరిస్తూ నీదులను మంజూరు చేయాలని విన్నవించారు.గ్రామబివృద్ధి కోసం ఇంతకు ముందు కూడా నీదులను మంజూరు చేశానని, ఇకముందు కూడా ప్రత్యేక దృష్టి తో మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.హైమస్ లైట్లు,స్మశన వాటికి వద్ద నీటి కుండిలను ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే వివరించారు. తమ సమస్యల్ని విని సానుకూలంగా స్పందించడంతో వీటికి సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.కలిసిన వారిలో విడిసి సభ్యులు ప్రమోద్, గంగాధర్, అజీం, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, గంగాధర్, మోహన్, ప్రభాకర్ తోపాటు తదితరులు ఉన్నారు.

# రేపు మండలంలో ఎమ్మెల్యే వేముల, ఎంపీ సురేష్ రెడ్డి పర్యటన

**కమ్మర్ పల్లి -నవభూమి:** మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు కేతిరెడ్డి సురేష్ రెడ్డి పాల్గొంటారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు కొనసముందర్ లో మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ అందించిన రూ.10 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సింగిల్ విండో గోదాం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 9.30 గంటలకు అమీర్ నగర్ డీసీ తండాలో రాజ్యసభ సభ్యులు, ఎంపీ సురేష్ రెడ్డి అందించిన రూ.20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన ఎస్టీ కమ్యూనిటీ హాల్ ( బంజారా భవన్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 10గంటలకు అమీర్ నగర్ గ్రామంలో రాజ్యసభ సభ్యులు, ఎంపీ సురేష్ రెడ్డి అందించిన రూ.6లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సింగిల్ విండో గోడౌన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు. ఉదయం 11గంటలకు మండల కేంద్రంలో మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ అందించిన రూ.10 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సింగిల్ విండో గోడౌన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 11.30 గంటలకు ఉప్లూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు అందించిన రూ.5 లక్షల నిధులు, మరియు సింగిల్ విండో నిధులు రూ.6.97 లక్షలతో కలిపి నూతనంగా నిర్మించిన సింగిల్ విండో కార్యాలయ భవనం ప్రారంభోత్సవం కార్యక్రమంలో మాజీ మంత్రి ,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి పాల్గొంటారని మండల అధ్యక్షులు దేవేందర్ తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.



# ఫార్మర్ రిజిస్ట్రీ సద్వినియోగం చేసుకోవాలి..



**కమ్మర్ పల్లి -నవభూమి:** మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని రమ్యశ్రీ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఫార్మర్ రిజిస్ట్రీలో రైతు వారీగా రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగిందన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్మించబడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

# 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**కంఠేశ్వర్ -నవభూమి:** కార్మిక చట్టాల రక్షణకు, నాలుగు లేబర్ కోడ్ రద్దు కొరకు మే 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెతో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులతో ఉన్న బంధాన్ని బట్టబయలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాదు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి. వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల కారణంగా పేద ప్రజల జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పనిని చట్టబద్ధం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను ప్రతితను కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. వాటిని తిప్పికొట్టేందుకు కార్మిక కర్షక ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ అనుకూల కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తిప్పుకొట్టాలని పోరాడి సాధించుకున్న చట్టాలను హక్కులను కాపాడుకోవాలని కోరారు. ఈ దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిఐటియు ఐఎన్టీయూసీ,ఏఐటియుసి, , బిఆర్టియు, టియుసిఐ, ఐఎఫ్టియు, హెచ్ఎంఎస్, టిఎన్టియుసి,ఏ ఐయుటియుసి, కేంద్ర రాష్ట్ర ఉద్యోగ సంఘాల అసోసియేషన్లు మద్దతు తెలుపుతున్నట్టు తెలిపారు. కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు గ్రామీణ బందును విజయవంతం చేయాలని కోరారు.

